# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

## NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only

May - June 2017


# సంపాదకీయం


రెవ. ప్రియనాథ్ రూఫస్
ఎక్సేక్యుటివ్ డిరెక్టర్, జీటీసీయెం




డియర్ జీటీసీయమర్స్,

అంతా క్షేమమే కదా! మండిపోతున్న ఎండల్లో తన రెక్కల భద్రత మనకనుగ్రహించి క్షేమాన్నిచ్చిన దేవునికి వందనాలు. మంచి రిజల్ట్ సాధించి ఉన్నతమైన స్కూళ్ళలో, కాలేజీల్లో ఎడ్మిషన్ కోరుకొంటున్న మన బిడ్డలకు దేవుని కృప అధికంగా లభించును గాక!

గత నెలలో జీటీసీయెమ్ ఫౌండర్ & ప్రెసిడెంట్ డా. లివింగ్‌స్టన్ గద్దె గారి ఇండియా టూర్ లో మంచి ఆరోగ్యాన్నిచ్చి తన పనిలో బలంగా వాడుకొని తిరిగి కువైట్ క్షేమంగా చేర్చిన దేవునికి స్తోత్రాలు.

ఏప్రిల్ 28వ తేదీన జరిగిన బోర్డ్ మీటింగ్ లో జీటీసీయెమ్ బైబిల్ మన ప్రెసిడెంట్ గారు రిలీజ్ చేసి బోర్డ్ మెంబర్సందరికీ ఒక్కో కాపీ బహూకరించారు. అలానే సుమారు పది నెలలకు ముందే ఈ బైబిల్ కొరకు అందరికంటే ముందుగా ట్రయెన్నియల్ మెంబర్షిప్ చెల్లించిన శ్రీ కె. సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, రాజమండ్రి గార్కి డా. లివింగ్‌స్టన్ గద్దె గారి చేతులమీదుగా మొదటి బైబిల్ ప్రెజెంట్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభువు బహుగా ఆశీర్వదించును గాక. శ్రీ ఆర్మ్ స్ట్రాంగ్ గారికి కంగ్రాట్స్. 92 పేజీల నోట్స్‌తో ప్రప్రథమంగా సిద్ధపరచబడిన జీటీసీయెమ్ బైబిల్స్ సిద్ధంగా వున్నాయి. ఈ బైబిల్ పొందడం కొరకు, జీటీసీయెమ్ బిల్డింగ్ ప్రాజెక్ట్ లో పాలిభాగస్తులు కాదలచిన వారు జీటీసీయెమ్ ఆఫీస్‌ను సంప్రదించగలరు.



శ్రీ సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ గార్కి (పెఫ్‌కాక్ చర్చి, రాజమండ్రి) జిటిసిఎం బైబిల్‌ను బహుకరిస్తోన్న జిటిసిఎం వ్యవస్థాపక అధ్యక్షులు అపొ॥ రెవ.డా. లివింగ్‌స్టన్ గద్దెగారు

డబ్ల్యుటీసీయెస్ సిడ్నీ 2017 లో పాల్గొనదలచిన వారు వెంటనే జీటీసీయెమ్ ఆఫీస్‌ను సంప్రతించండి. ఈ వల్డ్‌వైడ్ కాన్ఫరెన్స్ మీకెంతో దీవెనకరం కాగలదని ఆశిస్తున్నా.

ఓ మారు డాక్టర్ స్టాన్లీ జోన్స్ గారు మహాత్మ గాంధీని "క్రైస్తవులమైన మాకు మీరిచ్చే సలహా ఏమిటీ?" అని అడిగినప్పుడు ఏ మాత్రమూ తడుముకోకుండా మహాత్ముని జవాబిలా వచ్చింది – అవును, మీకివ్వదగిన సలహాలు నాలుగున్నాయి.

1. యేసు క్రీస్తును పోలి జీవించండి.
2. మీ మతాన్ని కల్తీ చేయకుండా ఆచరించండి.
3. ప్రేమను గూర్చి ఎక్కువగా మాట్లాడండి, అనుసరించండి.
4. ఇతర మతాల గ్రంధాలు చదివితే ఎవరికి ఎలా సువార్త చెప్పాలో మీకర్ధమౌతుంది.

**గాంధీగారిచ్చిన సలహాల్లో వాస్తవం ఉందంటారా?**

యేసుక్రీస్తును పోలి జీవించమంటే మనం ఎందుకలా జీవించలేక పోతున్నాం? యేసుక్రీస్తును పోలి జీవించడమంటే ప్రాథమికంగా పరిశుద్ధతనూ, ప్రేమనూ కలిగి జీవించడమనేది మనకు అర్థం కాని విషయమేమీ కాదు. ఈ రెండు లక్షణాలూ మనలో లోపించాయనేది అక్షర సత్యం. నానావిధ బోధలు ప్రబలిపోతోన్నా 'వాక్యమే కదా' అని మనం సరిపెట్టుకొంటున్నాం. క్రైస్తవ్యంలో కాంప్రమైజింగ్ విధానాలుండవనేది మొదటిగా నేర్చుకోవాల్సిన పాఠం.

స్వార్ధపరమైన ప్రేమ మనలో చాలామట్టుకు పనిచేస్తోంది. లాభాపేక్షతో కూడిన ప్రేమ కొంచం ఎక్కువ మోతాదులోనే ఉంది. "నీ నామము మహిమ పరచబడును గాక" అనే ప్రార్థనలో "నీ" అక్షరాన్ని మనం "నా" గా మార్చి వాడుకొంటోన్నామన్న సంగతి తెలిసిన దేవుడు, "నీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూమిమీదను నెరవేరును గాక" అనే ప్రార్థన నేర్పాడు. ఈ ప్రార్థన చేసుకొనేటప్పుడెల్లా మన కర్తవ్యం గుర్తుచేసుకొంటామని ఆయన ఉద్దేశించాడు. చాలామంది క్రైస్తవులకు పరలోక ప్రార్థన రాదంటే అతిశయోక్తి కాదు. ఇతర మత గ్రంధాలు చదివితే ఎదుటి వ్యక్తి నమ్మకాలేవిటో మనకర్ధమౌతుంది. ఒక్కొక్క వ్యక్తిలో పాతుకుపోయిన నమ్మకాలనుబట్టి జ్ఞానయుక్తంగా (అంటే ఆ వ్యక్తికి అర్థమయ్యేటట్లు) సువార్త ఎలా చెప్పాలో గుర్తించి ప్రార్థనా పూర్వకంగా సువార్తను అందించగలం.

స్వార్ధపరమైన లాభాలు మాత్రమే లెక్కించుకొనే స్థాయిని మనం అదిగమించగలిగితే – 1. యేసుక్రీస్తును పోలి తప్పనిసరిగా జీవించగలం. 2. మతం (అంటే క్రీస్తు బోధలు) కల్తీ కావు. 3. ప్రేమతత్వం ఖచ్చితంగా అలవడుతుంది. కపట ప్రేమ స్థానంలో ఒరిజినల్ ప్రేమ ఇముడుతుంది. 4. రెండు, మూడు మంత్రాలు కంఠస్థం చేసి ప్రసంగాల్లో వల్లించే స్థితి స్థానే ధైర్యంగా, సాక్ష్యార్థంతో బోధించగలం. అంచేత గాంధీ సలహాలు సమంజసమేనని నా కనిపిస్తోంది. మీరేమంటారు?

– **రూఫస్**

---

# క్రైస్తవ నాయకుడు

నాయకుడంటే "ప్రజలను నడిపించే సామర్ధ్యత కలిగిన వాడు" అని వెబ్‌స్టర్ డిక్షనరీ నిర్వచిస్తోంది.

'నాయకుడంటే ఒక ఖచ్చితమైన లక్ష్యాన్ని (గురి) కలిగి, దాని నెరవేర్పు దిశగా తనతో నున్న ప్రజలను ప్రణాళికా బద్ధంగా నడిపించే వాడనేది' అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనమే. అంటే నాయకునికి ప్రథమంగా ఒక లక్ష్యం ఉండాలి. రెండవదిగా ఆ లక్ష్యాన్ని నెరవేర్చడానికి ఒక ప్రణాళిక వుండాలి. మూడవదిగా తన నాయకత్వాన్ని అంగీకరించే ప్రజలూ వుండాలి.

మరైతే క్రైస్తవ (స్పిరిట్యువల్) నాయకుని ఎలా నిర్వచించాలి? అట్టి నిర్వచనాన్ని తయారు చేయడానికి దేనిమీద ఆధారపడాలి? బైబిల్లో విశిష్టమైన ప్రాముఖ్యత ఏమిటంటే నిర్వచనాలకు, సిద్ధాంతాలకు బదులు విలక్షణమైన శైలిలో ప్రయోగాత్మకంగా నాయకత్వ లక్షణాలను రుజువుచేస్తుంది. పాత క్రొత్త

నిబంధనలలో మోషే, యెహోషువా, దెబోరా, సమూయేలు, దావీదు, పేతురు, పౌలు ఇలా అనేకమందిని మనం మాదిరిగా చూడగలం.

క్రైస్తవ నాయకుడంటే "1.దేవుని వలన పొందిన ఒక ఖచ్చితమైన దర్శనాన్ని కలిగి, 2.ఆయన నియమించిన నెరవేర్పు విధానాన్ని దేవునియొద్దనుండి తెలుసుకొని, 3.ఏ ప్రజలకొరకైతే దేవుడు దాన్ని ఉద్దేశించాడో ఆ ప్రజలను 4.లక్ష్య సాధన దిశగా ప్రభావితంచేసి 5.నడిపించడానికి దేవునివలన సామర్థ్యం పొందినవాడ"ని నా అభిప్రాయం. దీన్నే జే.డబ్ల్యూ.మెక్లియాన్, విలియం వీట్సేల్ అనేవారు "ఓ-వ్యక్తి ఒక పద్ధతికి కట్టుబడి - మానవాతీతమైన శక్తితో - ఒక ప్రజను ప్రభావితం చేయగలిగి - ఒక లక్ష్య నెరవేర్పును సాధించేవాడని" పేర్కొన్నారు.

**అర్హతలు-లక్షణాలు:** అర్హతలు కృషితో సంపాదించుకొనేవి. లక్షణాలు స్వతహాగా వ్యక్తిలో ప్రకృతి సిద్ధంగా జనించినవి. అర్హతలు పొంది నడిపించే నాయకుడు తయారు కాబడిన/చేయబడిన నాయకుడు (మేన్యుఫేక్చర్డ్ లీడర్); లక్షణాలు కలిగి నడిపించే నాయకుడు ప్రకృతి సిద్ధంగా అందించబడిన దేవుని వరం వంటివాడు (నేచురల్ లీడర్). అస్వాల్డ్ సాండర్స్ తన పుస్తకం " స్పిరిట్యువల్ లీడర్షిప్" లో లోక సంబంధమైన నాయకునికీ, పరలోక సంబంధమైన నాయకునికీ ఉన్న తేడాలను ఈ విధంగా విశదీకరించాడు: లోక సంబంధమైన నాయకుని లక్షణాలు 1. తన మీద తనకు నమ్మకం కలిగిన వాడు, 2. తన ప్రజలను ఎరిగినవాడు, 3. స్వంతంగా నిర్ణయాలు తీసుకోగలిగిన వాడు, 4. ఆశాజీవి, 5. విధానాలకూ పద్ధతులకూ వ్యూహరచన చేయగలిగిన వాడు, 6. నాయకత్వాన్ని ఆస్వాదించగలిగిన వాడు, 7. స్వలాభాన్ని కాంక్షించే వాడు, 8. స్వేచ్ఛగా పనిచేయాలనుకొనే వాడు. మరి స్పిరిట్యువల్ లీడర్ విషయానికొస్తే - 1. దేవుని మీద నమ్మకముంచిన వాడు, 2. తన ప్రజలనూ, దేవుని ఎరిగిన వాడు, 3.దేవుని చిత్తాన్ని తెలుసుకొనే వాడు, 4. దీనత్వాన్ని కలిగిన వాడు, 5. దేవుని విధానాన్ని మాత్రమే పాటించే వాడు, 6. దేవునికి విధేయత చూపించటంలో ఆనందించే వాడు, 7. దేవుణ్ణీ, ప్రజలనూ కూడా ప్రేమించే వాడు, 8. దేవుని మీద మాత్రమే ఆధారపడే వాడు.

అ.కా. 6:3 "కాబట్టి సహోదరులారా, (పరిశుద్ధ) ఆత్మతోను, జ్ఞానముతోను నిండుకొని మంచి పేరు పొందిన ఏడుగురు మనుష్యులను మీలో ఏర్పరుచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము" అన్న వాక్యాన్ని లీడర్ ఎంపికలో మనం విస్మరించకూడదు.

మన నాయకులవిషయానికొస్తే - క్రైస్తవ సంఘాల్లోనూ, కొన్ని క్రైస్తవ సంస్థలలోనూ నాయకులు గనుక వీరందర్నీ స్పిరిట్యువల్ లీడర్ అనే టైటిల్ మనం తగిలిస్తూ వున్నాం. కానీ దానికి బదులు క్రైస్తవ నాయకులు అంటే సమంజసంగా ఉంటుందని నేననుకొంటాను. ప్రస్తుత పరిస్థితులలో ఈ క్రిస్టియన్ లీడర్స్ అనే వారు వారి వారి ప్రవర్తనా శైలి, నాయకత్వంలో చూపించే లక్షణాలనుబట్టి నాలుగు రకాలుగా భావించవచ్చు.

i) స్పిరిట్యువల్ లీడర్, (ఆత్మానుసారుడైన నాయకుడు)
ii) ఎథికల్ / మోరల్ లీడర్, (నీతిమంతుడైన నాయకుడు)
iii) నామినల్ క్రిస్టియన్ లీడర్, (అతి సాధారణ క్రైస్తవ నాయకుడు) మరియు
iv) అనెథికల్ క్రిస్టియన్ లీడర్. (నీతి రహిత క్రైస్తవ నాయకుడు)

ఈ విధంగా విభజించడానికి కారణం - క్రైస్తవ, లేక స్పిరిట్యువల్ అనే స్పృహ అంతరించడం, లీడర్షిప్ స్పృహ మాత్రమే ప్రాముఖ్యత కలిగివున్న పరిస్థితులు విస్తరించాయి గనుక!

పైన పేర్కొన్న నిర్వచనాన్ని బట్టి సంఘ/సంస్థ పరిపాలన చేస్తోన్న వారిలో -

### i) స్పిరిట్యువల్ లీడర్ : అనగా నూటికి నూరుపాళ్ళు

1. దేవుని నుండి దర్శనం పొందినవాడు. దర్శనమంటే దేవుడిచ్చిన ఒక స్పెసిఫిక్ అవగాహన. ఇది స్వంత కోరిక కాదనీ, డ్రీం కాదనీ, ఏంబిషన్ కాదనీ గ్రహింపు కలిగినవాడు. దర్శనమంటే మనకు తెలిసిన, వచ్చిన, నచ్చిన పనికాదనీ, దర్శనమంటే ఏమేం చేయబోతున్నామో, ఎలా చేయబోతున్నామో ఊహించి చేపట్టే పని కాదనీ, లాభనష్టాలు బేరీజు వేసుకొనే పరిస్థితి కాదనీ, కేవలం దేవుడు మొదటి మెట్టే చూపిస్తాడనీ, దానిమీద కాలు మోపితేనే కానీ రెండో మెట్టు కనబడదనీ అనుభవం ద్వారా గుర్తించగలుగుతాడు. దర్శనమంటే వాక్యం ద్వారా గానీ, విన్న ప్రసంగాలద్వారా గానీ చదివిన పుస్తకాలద్వారా గానీ ఇతరులతో జరిగిన సంభాషణలద్వారా గానీ పదే పదే ప్రభువు మాట్లాడుతాడు. లేక స్వరరూపంలో గానీ స్వప్న రూపంలో గానీ తన ఉద్దేశాన్ని క్లారీఫై చేస్తాడు. ఈ వ్యక్తి తన దర్శనానికి కట్టుబడి ఉంటాడు గనుక అటూ ఇటూ ఊగిసలాడడు. జంపింగ్ చేయడు. సంపూర్ణ సమర్పణ కలిగి ఉంటాడు.
2. దేవుని వద్ద నుండి పనిచేసే తీరును కూడా గ్రహించి తనకివ్వబడిన లక్ష్యసాధనకు కృషి చేసే నాయకుడు. దర్శనం కలిగింది గనుక "కాబట్టి అగ్రిప్ప రాజా, ఆకాశమునుండి కలిగిన దర్శనమునకు అవిధేయుడను కాక," (అ.కా. 26:19) అని పౌలు చెప్పిన విధంగా తనకివ్వబడిన లక్ష్యం (గురి) నుండి, విధానం నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ దారి తప్పక తన నాయకత్వంలో నడవడానికి ఏర్పరచబడిన ప్రజలను నడిపించేవాడు. దేవుడు ఏర్పరచిన విధానంలోనే దేవుని పని చేయాలి. వేరే విధంగా తన పని చేయడాన్ని దేవుడు సహించడు. ఉదా: యేసు మానవునిగా ఈ లోకానికి వచ్చింది సాతాను దోచుకున్న దేవుని రాజ్యాన్ని జయించి తిరిగి తన తండ్రికి అప్పగించడానికే (కీ.24:01, యోహాను.12:31). దానికి తండ్రి ఏర్పాటు చేసిన విధానం తన కుమారుడైన యేసు తన రక్తాన్ని కార్చి మరణించి తిరిగి మృత్యుంజయుడు కావాలి. ఈ విధానం కాక మరోలాగ చేయడం తండ్రి సహించడని కుమారునికి తెలుసు. ఎలా తెలుసు అంటే తండ్రి మనస్తత్వాన్ని ఎరిగిన వాడు గనుక. ఇది చాలా లాంగ్ ప్రోసెస్. కఠినమైంది కూడా. అది ఎంత కఠినమైనదో యేసు ఎరుగును. ఆయన ముందున్న లక్ష్యం మానవ శరీరంలో నున్న వాడు ఊహించలేని, సహించలేని, భరించలేనంత కష్టమైనది. అందుచేతనే యేసును మభ్యపెట్టడానికి సాతాను మంచి స్ట్రాటజీ ఏర్పాటు చేసాడు. ఎత్తైన కొండ మీదకు తీసుకుపోయి లోక వైభవాన్నంతటినీ చూపించి ఒక్కమారు ఒంగి నమస్కారం చేస్తే ఈ లోక వైభవాన్నంతటినీ నీ పాదక్రాంతం చేస్తానన్నాడు. యేసు ఎదుర్కొన్న శోధనలలో ఇంతకన్నా స్ట్రాంగ్, పవర్ ఫుల్ శోధన మరోటి లేదు. విధానం నుండి డీవియేట్ అవ్వటం తండ్రికి ఇష్టం కాదని యేసు ఎరిగిన వాడు గనుక, అంటే తండ్రి మనసు ఎరిగిన వాడు గనుక సులువైన పద్ధతికి తలొగ్గలేదు. "మనమైతే క్రీస్తు మనస్సు కలిగినవారము" (1 కొరింథి 2:16) అని భక్తుడు చెబుతూనే ఉన్నాడు.

   దేవుని ముందు నిలబడి అబద్ధం చెప్పగలవాడెవడూ ఉండడు. నిజాలే చెప్పాలి. కానీ ఆ నిజాలు దేవుని విధానంలో లేకపోతే! ఆయన నిర్దేశించని పద్ధతిలో ఆయన పనిచేయడం దేవుడు ఎంత సహించలేడో ప్రభువే చెప్పాడు- "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యంలో ప్రవేశింపడు గానీ పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి - ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా అని చెప్పుదురు. అప్పుడు - నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయెద్దనుండి పొండని వారితో చెప్పుదును" (మత్తయి 7:21-23).

   నిజమైన స్పిరిట్యువల్ లీడర్ దర్శనము కలిగిన నాయకుడు కావటం వలన దేవుని విధానాన్ని ఎరిగిన వాడు గనుక (వాక్యావగాహన కలిగిన వాడు), దేవుని సంతోషింప జేయడమే జీవిత ధ్యేయంగా భావించువాడు గనుక దారి తప్పడు. **(సశేషం)**

- రెవ. ప్రియనాథ్ రూఫస్




# ప్రపంచ తెలుగు క్రైస్తవ శిఖరాగ్ర సమావేశము

# సిడ్నీ 2017 (ఆస్ట్రేలియా)

**శుభవార్త**

## జీ టీ సీ ఎమ్ వారు నిర్వహించే విశిష్ఠ కార్యక్రమము

## ప్రతీ సంవత్సరంలానే ఈ సంవత్సర ప్రత్యేక ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్

**తేదీలు :**
20 - 22 , అక్టోబర్ 2017

**సిటీ టూర్:**
23 - 25, అక్టోబర్ 2017

**ప్యాకేజ్:**
హైదరాబాద్ నుండి హైదరాబాద్ వరకు
హోటల్‌లో బస, ఎయిర్ కండిషన్డ్ బస్సులో
సిటీటూర్, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ అన్నీ కలిపి

**ప్యాకేజ్ కాస్ట్:**
రూ. 94,000/-
రూ. 50,000/- కట్టి వెంటనే
మీ సీట్ బుక్ చేసుకోండి.







**అంశం:**

## MY UTMOST FOR HIS HIGHEST

"ఆయన అత్యున్నతతకు నా అత్యధికత"







"మీరు ప్రతి విషయములో, అనగా విశ్వాసమందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్తయందును
మీకు మా యెడలనున్న ప్రేమయందును ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో
ఆలాగే మీరు ఈ కృపయందు కూడా అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి." 2 కొరింథీ 8:7







**కీనోట్ సందేశం ఇంటర్నేషనల్ స్పీకర్**

**స్వదేశీ, విదేశీ బోధకుల సందేశాలు, అనుదిన సందేశాలు, సెమినార్స్, మినిస్ట్రీప్రెజెంటేషన్స్.**







ముందుగా సంప్రదించినవారికి అవకాశం!

**మూడు దినాల వాక్యాహార, ప్రార్ధనా, సహవాస విందు**
**మీకు ఉపయుక్తమనుకొనే సెమినార్స్‌లో పాల్గొనే సదవకాశం.**







**ఆసక్తి గలవారు జూన్ 30లోగా అడ్వాన్స్ మనీ చెల్లించాలి**


రెవరెండ్ ప్రియనాథ్ రూఫస్, ఎక్సెక్యుటివ్ డిరెక్టర్
ఫోన్స్: 98489 78222, 94949 08413. ఈ మెయిల్: rufus1410@gmail.com
ఆఫీస్ మేనేజర్: శ్రీ బెంజమిన్ శామ్యూల్, 98660 83001 ఆఫీస్: 0866 2555687
ఈ మెయిల్: benjamin.gtcm@yahoo.com

# జీటీసీఎమ్ బైబిల్

## ప్రపంచ వ్యాప్త తెలుగు క్రైస్తవులకు జీటీసీఎమ్ సరిక్రొత్త కానుక:

**బహుళ ప్రయోజనకరమైన 92 పేజీల ఎక్స్‌ట్రా నోట్స్‌తో ప్రప్రధమంగా సిద్ధపరచబడిన బైబిల్**
**జీటీసీఎమ్ బిల్డింగ్ ప్రాజెక్ట్ నిమిత్తం తయారు చేయబడిన బైబిల్**
**జీటీసీఎమ్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు, అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు గుంటూరులో బహూకరించిన స్థలంలో నిర్మాణం కాబోతోన్న జీటీసీఎం భవన నిర్మాణ ప్రాజెక్ట్ కు ప్రేమతో పదిహేను వందల రూపాయల పైబడి ఆర్థికంగా సహకరించే ప్రతివారికీ కృతజ్ఞతతో ఈ బైబిల్ బహూకరించబడుతుంది.**

### జీటీసీఎమ్ బైబిల్ ప్రత్యేకతలు:







1. క్లాసిక్ ప్లస్
2. గోల్డ్ ఎడ్జ్
3. జనరల్ డెమిసైజ్
4. రెడ్ లెటర్ ఎడిషన్
5. ఇంపోర్టెడ్ లెదర్ బౌండ్ విత్ జిప్
6. బహూకరణ పత్రము (Gift Certificate)
7. ఐఎస్‌బిఎన్ ఎం 10 తెలు 042
8. 92 పేజీల నోట్స్:
   - అ. బైబిల్ ఆవిర్భావం
   - ఆ. బైబిల్ అనువాదం
   - ఇ. పురావస్తు శాస్త్రం - బైబిల్
   - ఈ. పాత నిబంధన పరిచయం
   - ఉ. క్రొత్త నిబంధన పరిచయం
   - ఊ. పాత నిబంధనలోని సూచక క్రియలు
   - ఎ. మన ప్రభువైన యేసు క్రీస్తు సూచక క్రియలు
   - ఏ. ఉపమానముల పట్టిక
   - ఐ. బైబిల్ లో కనిపించే ప్రార్థనలు
   - ఒ. పద పట్టిక
   - ఓ. బైబిల్ లో పేర్కొనబడిన పక్షులు
   - ఔ. బైబిల్ లో పేర్కొనబడిన జంతువులు
   - క. బైబిల్ లో పేర్కొనబడిన పండ్లు
   - కా. బైబిల్ లో పేర్కొనబడిన వాయిద్యములు
   - కి. బైబిల్ లో పేర్కొనబడిన మొక్కలు, వృక్షములు
   - కీ. బైబిల్ లో పేర్కొనబడిన వివిధ పరికరాలు
   - కు. బైబిల్ లో పేర్కొనబడిన వివిధ కీటకములు
9. మ్యాప్స్: కలర్ లో
   - అ. మూలపురుషుల ప్రపంచము
   - ఆ. నేటి మధ్య, ప్రాచ్య దేశములు
   - ఇ. రోమా పాలనలో పాలస్తీనా
   - ఈ. ఇశ్రాయేలు, యూదా రాజ్యములు
   - ఉ. స్వాభావిక పరిశుద్ధ దేశపు పటము
   - ఊ. అపోస్తలుల మొదటి సేవలు
   - ఎ. పౌలు సేవలో మొదటి ,రెండు ప్రయాణములు
   - ఏ. పౌలు సేవలో మూడవ ప్రయాణం, మరియు రోమా సముద్రయానం
   - ఐ. మొదటి, రెండు శతాబ్దాలలో క్రైస్తవ మత వ్యాప్తి
   - ఒ. సొలొమోను దేవాలయం
   - ఓ. యేసు కాలములో దేవాలయం
10. సరిక్రొత్త రెడ్ బాక్స్ లో లభిస్తుంది

మరిన్ని వివరాలకు జీటీసీఎమ్ ఆఫీసును సంప్రతించండి.

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.
క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్సెక్యుటివ్ డిరెక్టర్


ఫోన్ : 094949 08413, 098489 78222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687.
మేనేజర్: 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745. Website: www.gtcm.org